విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 03, మార్చి 2024

జొన్న పంట రైతుల నుండే కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీనివాసులును కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - నంద్యాల: జొన్న పంట రైతుల దగ్గర నుండి జొన్న కొనుగోలు చేయాలని, ఇందులో రాజకీయాలకు తావులేకుండా చూడాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ తదితరులు జిల్లా కలెక్టర్ శ్రీనివాసులును కలిశారు. ఈసందర్భంగా గడివేముల మండల రైతులు అందరితో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులును కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ గడివేముల మండల పరిధిలోని జొన్న పంట రైతుల దగ్గర కొనుగోలు చేయకుండా, ఒక వైసీపీ నాయకుల రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, అందరికీ న్యాయం చేయాలని, మండల వ్యవసాయ అధికారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వీరిపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో నీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కేవలం అరుతడి పంటలైన జొన్నలు వేసుకొని అమ్ముకునేందుకు ప్రయత్నించగా వారికి కూడా ఈ వైసీపీ నాయకులు అడ్డుపడడం దారుణమన్నారు. ప్రభుత్వం అందరి పంటలను కొనుగోలు చేయాలని చెప్తుంటే ఇక్కడ వైసీపీ నాయకులు కేవలం వైసీపీ కార్యకర్తలవి, వారి అనుయాయుల జొన్నలను మత్రమే కొనుగోలు చేసి వారికి మాత్రమే సంచులిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండల టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, దుర్వేసి కృష్ణ యాదవ్, సీతారామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బొల్లారం సుభద్రమ్మ, పేసరవాయి లక్ష్మీ దేవి, కరీమద్దెల ఈశ్వర్ రెడ్డిలు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్రంలోని పేద మహిళలు అభివృద్ధి చెందడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ డా. సుధీర్ ధారా అన్నారు. శనివారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కులో మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న గృహాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.సుధీర్‌ధార పాల్గొని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసీపీ జగనన్న ప్రభుత్వం నవరత్నాల పేరుతో పేదలందరికీ ఇళ్ళు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరులో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి 2,015 మంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశామన్నారు. అంతే కాకుండా ఇచ్చిన ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఘనత ఒక్క జగనన్నకే సాధ్యమన్నారు. అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

295 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు - ఆర్డీవో

విశాలాంధ్ర -చాగలమర్రి : ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో రానున్నసార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 295 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామని నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాగల మర్రి మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. నియోజక వర్గం లో 2,30,914 మంది ఓటర్లు ఉన్నారని, మరో 598 మంది సర్వీస్ ఓటర్లు న్నారన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. 14 వేల కొత్త ఓటర్‌కార్డులను పోస్టల్ ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్త ఓటర్ కార్డులకు బార్‌కోడ్ ఉంటుందని దీంతో దొంగ ఓట్లను అరికట్ట వచ్చని వివరించారు. రానున్న ఎన్నికల్లో కొత్తగా హెూమ్‌ఓటింగ్ విధానాన్ని అమలుచేస్తున్నామని, 85 సం.లు నిండిన వృద్ధులు, వికలాంగులు తమ ఇండ్ల వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చ న్నారు. కార్యక్రమంలో డిటి విజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రవరం : నియోజకవర్గ ఎన్నికల అధికారి నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి శనివారం పోలింగ్ కేంద్రాలను, ల్యాండ్ కన్వర్షన్ భూములను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. చాగలమర్రి, ఆళ్లగడ్డమండలాలతో పాటు ఆలమూరులో పోలింగ్ కేంద్రాలను, ఎల్లావత్తుల, పెద్దకంబలూరు, ఆలమూరు గ్రామాల్లో ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తులు చేసుకున్న భూములను ఆయన పరిశీలించారు.

మండుతున్న ఎండలు..చలువ పందిళ్లు ఏర్పాటు పట్టని అధికారులు

విశాలాంధ్ర- నంద్యాల రూరల్: గత కొద్ది రోజులుగాభానుడు భగభగా మండుతూ నిప్పులు చెరుగుతున్నాడు. గతేడాది కంటే ఈ ఏడాది మార్చి ప్రారంభంలోనే రోజురోజుకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తుంది. పనుల నిమిత్తం బయటికి వెళ్లాలంటే ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. నంద్యాల జిల్లాకేంద్రంలో ప్రధాన కూడళ్ల దగ్గర **'చలువ పందిళ్ళ'** ఏర్పాటు చేయండి మహాప్రభో అంటూ ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు అధికారులను కోరుచున్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లా కేంద్రం కావడంతో చుట్టుపక్క గ్రామాలతో పాటు మండల ప్రాంతాల ప్రజలు కూడా నిరంతరం వ్యాపార, వివిధ పనుల నిమిత్తం నంద్యాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే నంద్యాల మున్సిపాలిటీ సంబంధిత అధికారులు చలువ పందిళ్ల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్య కారణంగా పట్టణానికి వచ్చిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులు ఆరోగ్య రీత్యా వైద్య శాలలకు అలాగే రైతులు వ్యాపారీత్య వస్తుంటారు. అందువల్ల ప్రధాన కూడళ్ళలైన మున్సిపల్ కార్యాలయము, బస్టాండు, రైల్వే స్టేషన్ పద్మావతి నగర్ ఆర్చి, శ్రీనివాస సెంటర్ మరియు తహసీల్దార్ కార్యాలయం దగ్గర చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా కాపాడాలని అదికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అట్టహాసంగా ముగిసిన జాతీయ సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర -పాణ్యం: మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సాంకేతిక సదస్సు సంకల్ప్ 2024 శనివారం అట్టహాసంగా ముగిసింది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఉమ్మడి జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 1026 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు హెచ్‌వోడీ డాక్టర్ తిరుపతిరెడ్డి తెలిపారు. సాంకేతిక పేపరు ప్రదర్శనలో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అంశానికి కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానం సాధించగా స్మార్ట్ హెల్మెట్ అంశానికి ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. కోడింగ్, ప్రాజెక్టు ఎక్స్పో, సిఎస్సి, ఎన్డిటి వర్క్ షాప్, రంగోలి, నృత్యం, గానం, ట్రెజర్ హంట్, క్యాప్చరిక్, లఘు చిత్రాల తయారీ, డిజైన్స్, క్యారమ్స్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పేపర్ ప్రదర్శన విజేతలకు నగదు బహుమతితో పాటు మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు కేరింతలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శివరాం, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, కన్వీనర్ డాక్టర్ మనోజ్ పాంచాల్, డాక్టర్ రామిరెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో మరోముద్దాయి అరెస్టు

విశాలాంధ్ర - నంద్యాల: కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో ఏ 2 ముద్దాయి సాకే రాజ్ కుమార్ అలియాస్ రోజా కుంట పెద్దను రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండు కు పంపించారు. ఈ విషయంపై శనివారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ లు రాజారెడ్డి, దస్తగిరి బాబు లతో కలిసి నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ 2022 ఆగస్ట్ 7 వ తేదీన పోలీస్ కానిస్టేబుల్ సురేంద్రను హత్య చేసిన 12 మందిలో అప్పట్లోనే 11 మంది నిందితులను అదుపు లోకి తీసుకోని అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగిందన్నారు. అందులో ఏ2 ముద్దాయి సుమారుగా 18 నెలలుగా పరారిలో ఉన్నాడన్నారు. అతనిపై ఉన్న నాన్ బేలబుల్ వారెంటు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో అతన్ని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టగా శనివారం ఉదయం 9 గంటలకు నంద్యాల పరిసర ప్రాంతంలో గల రాణి, మహారాణి థియేటర్ దగ్గర గల కుందూనది బ్రిడ్జి వద్ద నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి తన సిబ్బందితో కలిసి నిందుతున్ని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ రవీంద్ర నాథ్ రెడ్డి వెల్లడించారు. అంతకు ముందు నిందుతుడు సాకే రాజ్ కుమార్ ఏ రోజా కుంట పెద్దను విలేకర్ల ముందు హాజరు పరిచారు.

ముఖ్యమంత్రి పర్యటన వాయిదా

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలో సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం అనివార్య కారణాలతో పర్యటన వాయిదా పడింది.

ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని చిన్నబోధనం లోని ఎస్సీ కాలనీలో నీటి కోసం అవస్థలు పడుతున్నారు. కోళాయిల ద్వారా నీరు రాకపోవడంతో నిరీక్షణ చేయాల్సి వస్తోంది. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో నీటిని సరఫరా చేసే బోరు ద్వారా నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో నీటి కోసం కాలనీ వాసులు పొలాలకు వెళ్ళాల్సి వస్తోందని వాపోతున్నారు. నీటి సమస్య గురించి అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షలకు 40 విద్యార్థుల గైర్హాజరు

విశాలాంధ్ర- వెలుగోడు : వెలుగోడులోని జూనియర్ కాలేజి పరీక్షా కేంద్రంలో ఇంటర్ పరీక్షల్లో 40 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ రమణ తెలిపారు. మాడల్‌స్కూల్ , జూనియర్ కాలేజి, కస్తూరిభా బాలికల విద్యార్థులు అందరికి జూనియర్ కాలేజీ లోనే పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 252 మందికి గాను 232 మంది హాజరు కాగా 19 మంది గైర్హాజరు అయ్యారు. అలాగే రెండవ సంవత్సరం విద్యార్థులు 204 మందికి గాను 183 మంది హాజరు కాగా, 21 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చెప్పారు. ఈ పరీక్షలకు సి.ఎస్.గా రవికుమార్, డీవోగా జయమ్మలను నియమించారు.

డోన్ భరికి నేను సిద్ధం -ధర్మవరం సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-డోన్: రెండున్నర సంవత్సరాలు రాత్రి, పగులు కష్టపడ్డా.. ప్రతికార్యకర్త అభిప్రాయం మేరకు పోటీలో ఉండేందుకు సిద్ధమని దర్మవరం మన్నే సుబ్బారెడ్డిభవిష్యత్తు కార్యాచరణ ప్రకటించారు. శనివారం డోన్ పట్టణంలో డోన్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలో ధర్మవరం సుబ్బారెడ్డి స్వగృహం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ మీదుగా టీడీపీ ఆఫీస్ చేరుకోని భవిష్యత్తు కార్యాచరణ సమావేశం పట్టణ టీడీపీ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాసుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు డోన్ ఇంచార్జి ప్రకటించినప్పుడే కోట్ల,కేఈ కుటుంబాల ఆశీస్సులు తీసుకున్నానన్నారు. ఆయన ప్రకటించిన తర్వాత టీడీపీ నాయకులు, కార్యకర్తలను సానుభూతిపరులను కలుస్తూ రాత్రింబవళ్ళ ప్రజల కోసమే పని చేశానన్నారు. నాతోపాటు ఎంతో మంది కార్యకర్తలు నాయకులు నిద్రహారాల లేకుండా పార్టీ బలోపేతానికి పనిచేశారన్నారు. అయితే కోసిన గడ్డికి తాళ్లు పరిచే విధంగా కొంతమంది ఇప్పుడు వచ్చి...డోన్ నాగడ్డని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.పదేళ్లు ఆలూరులో పనిచేస్తే అక్కడి నాయకులు ఏమైపోవాలన్నారు. మాజీ మంత్రి నాపై ఆరోపణ చేస్తున్నారని ఇది సరి కాదన్నారు.40 ఏళ్లు రెండు కుటుంబాల కోసమే పనిచేశానన్నారు. అయితే శిష్యుడైన నా ఎదుగుదలను ఓర్చుకోలేక పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. చంద్ర బాబు ఏపరిస్థితిలో నిర్ణయం తీసుకున్నాడో కానీ బీఫామ్ వచ్చేంతవరకు మనకే అవకాశాలున్నాయని.. కార్యకర్తలకు సూచించారు. కనీసం సమాచారం ఇవ్వకుండా అభ్యర్థి ప్రకటిం చడం బాధాకరమన్నారు. ఏది ఏమైనా డోన్ అసెంబ్లీ భరిలో దిగుతున్నానని మీరంతా అండగా ఉండాలని కోరారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

విశాలాంధ్ర -పాణ్యం: మండల పరిధిలోని కందికాయ పల్లెలో అనుమానాస్పదంగా బీహార్‌కు చెందిన యువకుడు మృతి చెందడం జరిగిందని ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్సై అశోక్ అందించిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రం గోపాల్‌గంజ్ జిల్లా కమలాకాండ్ గ్రామానికి చెందిన సుగ్మా యాదవ్ కుమారుడు బబ్లు కుమార్ 23 సంవత్సరాలు. మృతుడు బనగానపల్లె సమీపంలో కంపెనీలో పని చేస్తూ వారి బంధువులు కందికాయ పల్లెలో ఉండడంతో అక్కడికి వచ్చి వారాది మెటల్ కంపెనీలో జేసీబీ ఆపరేటర్ గా చేరడం జరిగిందన్నారు. అయితే తను రూమ్ నుండి బహిర్ భూమికి శుక్రవారం రాత్రి వెళ్లి రూమ్‌కి రాకపోవడంతో సహచరులు చుట్టు పక్కల వెతికిన కనిపించకపోవడం జరిగిందన్నారు. ఉదయాన్నే క్యాంపు సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందడం చూసి వారు పోలీసు లకు సమాచారం ఇచ్చారన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు బబ్లు కుమార్ గా గుర్తించి పంచనామ నిమి త్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అయితే ఇది హత్యనా? ఆత్మహత్యనా? తెలియాల్సి ఉందని బంధు వులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాలలో పలు కంపెనీలు రావడంతో పొట్ట కూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన యువకులు ఇలాగే చనిపోయిన సంఘటనలు కోకొల్లలు. అయితే చనిపోయిన ప్రతిసారి ఆత్మహత్యలే అంటూ కంపెనీ వారు, పోలీసులు వెల్లడిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన యువకులు ఎందుకు చనిపోతున్నారో వారి చావుకు గల కారణాలు తెలియడం లేదు. ఎక్కువ శాతం యుక్త వయసులో ఉన్న వారే చనిపోవడం గమనార్హం.

నిరుద్యోగ యువతకు జీవితకాల అవకాశం

విశాలాంధ్ర - నంద్యాల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను శనివారం ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి ప్రారంభించారు. నంద్యాల పట్టణంలోని పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది ఈ జాబ్ మేళాకు 24 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపుగా 4 ఉద్యోగ అవకాశాలు కల్పించడ జరుగుతున్నది. వేలాదిమంది నిరుద్యోగ యువత జాబ్ మేళాలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నిరుద్యోగ యువత ఈ జీవితకాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత భవిష్యత్తును పొందాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేశిల్పా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 మల్టీ నేషనల్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.సీఎం వైఎస్ జగన్ ప్రధానంగా విద్య వైద్య రంగాలపై దృష్టి సారించి అనేక విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఉన్నత విద్యాశాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు తమ యొక్క జీవిత కాల అవకాశంగా భావిస్తూ ప్రతిభను కనబరిచి మంచి ఉద్యోగాలను సాధించాలని కోరారు. ఈ జాబ్ మేళాలో నంద్యాల జిల్లా పరిదిలోని 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అనేక ప్రాంతాల నుండి వేలాదిగా నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురువయ్య, మహబూబాబాష, జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్‌టీఓ ఏపీఎస్ఎస్‌డిసి మెంటర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కష్టపడి కాదు...ఇష్టపడి చదవాలి



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. పట్టణము లోని కె వి సుబ్బారెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఫేర్వెల్ డే కార్యక్రమం కెవి సుబ్బారెడ్డి స్కూల్ హెచ్ఎం మరియు అపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ కార్యదర్శి ఓబన్న ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సరస్వతి పూజ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన కనువిప్పు నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేతలు భూమా శ్రీనివాసరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి మరియు విజయకుమార్ ఆచారి లు పాల్గొన్నారు.

4న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఈనెల 4న మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాఘవేంద్రారెడ్డి అధ్యక్ష తన జరుగుతుందన్నారు. ఈసమావేశంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు అలాగే ఉపాధి హామీ పథకం మీద కూలీలకు వేసవిలో పనులు కల్పించడంపై చర్చించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

శ్రీగిరికి కాలినడకన శివస్వాములు



విశాలాంధ్ర - వెలుగోడు : శ్రీశైలం పుణ్యక్షేత్రంనకు శివస్వాములు కాలినడకన బయలుదేరుతున్నారు. రాష్ట్రంలో పేరెన్నికగన్న శైవక్షేత్రాల్లో శ్రీశైలం ఒకటి. శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని భక్తులుకాక, ఇతర రాష్ట్రాల్లోని భక్తులు కూడా శ్రీశైలం వెలుచున్నారు.దూర ప్రాంతాల నుంచి కూడా శివస్వాములు, భక్తులు శ్రీశైలంనకు వెలుచున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా శివ స్వాములు కాలినడకన వెళ్లడం వల్ల రద్దీ ఎక్కువైంది. భక్తులు సౌకర్యం కోసం వెలుగోడు శివారు ప్రాంతంలో గల ఒన్ ఆర్ తూము వద్ద శివాలయం నందు శివస్వాముల కు అన్నదాన కార్యక్రమాలు దేవాలయ కమిటీ సభ్యులు చేపట్టారు.

నేడు తొలి ఓటర్స్ కు సమావేశం

విశాలాంధ్ర-బనగానపల్లె: నియోజవర్గ స్థాయి 'తొలిఓటర్స్' సమావేశం విజయవంతం చేయవలసిందిగా టీడీపీ కార్యాలయం ప్రకటనలో తెలిపింది. నేడు (ఆదివారం) ఉదయం 9.00 లకు పట్టణ శివారు లోని కోవెలకుంట్ల రహదారిలోఆర్.ఆర్.ఫంక్షన్ హాల్ నందు తొలి ఓటర్స్ అవగాహన కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దృశ్య నియోజకవర్గం లోని తొలి ఓటు వేయబోతున్న ప్రతియొక్క ఓటరు ఈ సమావేశంలో పాల్గోని విజయవంతం చేయగలరు పేర్కొన్నారు.

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: కార్యకర్తల కుటుంబానికి భూమా కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. శనివారం ఉయ్యాలవాడలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నెలల క్రితం మృతిచెందిన టీడీపీ కార్యకర్త శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఆమె పరామర్శించిఅండగా ఉంటామని ఆయన సతీమణి సుభద్రకు భరోసానిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి వెళ్లి మహిళలకు వివరించారు. టీడీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, బోరెడి నర్సిరెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తది తరులున్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -అవుకు: స్థానిక ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ హేమీమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తింపు పొందిన ఏదైనా పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల నేటి నుండి నెలాఖరులోగా అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓబీసీలు రూ. 150లు, ఎస్సీ, ఎస్టీలు రూ. 75లు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వ తేదీన ఆదర్శ పాఠశాలల్లో ఉదయం 10 నుండి 12 గంటల వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రవేశపరీక్ష తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్పుల ఆధారంగా రిజర్వేషన్ ప్రకారము సీట్ల కేటాయింపు జరుగు తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మునీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరోతరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరో తరగతి ప్రవేశాలకు నేటి నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల న్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 21న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆదర్శ పాఠశాలల్లో పరీక్ష నిర్వహిం చడం జరుగుతుందన్నారు.

కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో 2024-25 గానూ ఆరోతరగతి ప్రవేశానికి అర్హతగల విద్యార్థులు నుండి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ప్రిన్సిపల్ కే.సంజీవరెడ్డి శనివారం తెలిపారు. నెలాఖరు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 21న ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. 5వ తరగతి స్థాయి సిలబస్‌తో ఇంగ్లీష్/ తెలుగు మీడియంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ల నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని తెలిపారు.

టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌లకు శంఖారావం కిట్ల పంపిణి

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జిలకు నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఎన్నికల శంఖాన్ని పూరిస్తూ అందరిలో చైతన్యాన్ని నింపడానికి నిర్వహించిన నియోజకవర్గస్థాయి టిడిపి జనరల్ బాడీ మీటింగ్ శంఖారావం కిట్లను పంపిణీ చేశారు. నంద్యాల టిడిపి కార్యాలయంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎలా ముందుకు వెళ్లాలి, ఎలా ఓటర్లకు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఎలా తెలియజేయలో తెలిపారు. బూత్ కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్స్ పోలియో ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల : అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈనెల 3వ తేదీ జరిగే జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు తెలిపారు. శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి టెక్కే వరకు నిర్వహించే పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు ఈర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ప్రతిసారి రెండు పోలియో చుక్కలు వేయించడం వల్ల పోలియో వ్యాధిపై నిరంతరము విజయము సాధిస్తుందన్నారు. పోలియో చుక్కలు వేయించండి పోలియో వ్యాధిని తరిమి కొట్టండి అనే నినాదాల ద్వారా ప్రజలకు పోలియో వ్యాధిపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, మునిసిపల్ హెల్త్ అధికారి, డా.అంకిరెడ్డి ఇంచార్జ్ డెమో రవీంద్ర నాయక్, ఎంపిహెచ్ఇఓ జగదీశ్వరప్ప, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు, సిబ్బంది, వార్డుసచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 03, మార్చి 2024

టీజీని పరామర్శించిన కామ్రేడ్ నారాయణ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఇటీవల టీజీ వెంకటేష్ మాతృమూర్తి టీజీ గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయకార్యదర్శి కె నారాయణ శనివారం కర్నూలు నగరం వచ్చిన సందర్భంగా టీజీ గృహానికి వెళ్ళి టీజీ మాతృమూర్తి గౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఆయన కుమారుడు టీజీ భరత్ లతో మాట్లాడి పరామర్శించారు. మాతృమూర్తి మరణం తీరనిలోటన్నారు.ఈయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, విశాలాంధ్ర బ్రాంచి మేనేజర్ కె నాగరాజు తదితరులు ఉన్నారు.

బైండ్ ఓవర్ కేసుల ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2022 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో నంద్యాల జిల్లా అంకిరెడ్డిపల్లి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మాల్ ప్రాక్టీస్ కింద నమోదై ప్రస్తుతం కర్నూలు జిల్లా హెరాళగుంద, చిప్పగిరి, హల హర్వి, కోసిగి తదితర మండలాలలో పనిచేయుచున్న 11 మంది ఉపాధ్యాయులను, గత సంవత్సరం బైండ్ ఓవర్ కేసుల నుండి మినహాయింపు ఇచ్చినప్పటికీ, 2024 పబ్లిక్ పరీక్షల నిర్వహణలో డ్యూటీ వేయలేదన్నారు. బైండ్ ఓవర్ కావాలని వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న పోలీస్ శాఖ వారితో మాట్లాడి బైండోవర్ కేసుల ఉత్తర్వులను వెంటనే నిలుపదలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి సీనియర్ నాయకులు వై శ్రీనివాసులు ఉపాధ్యాయులు తదితరులు కలసి జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌ని కలసి వినతిపత్రం అ ందచేశారు. ఈ సందర్భంగా డిఇఓ సానుకూలంగా స్పందిస్తూ పోలీస్ శాఖ వారితో నేను మాట్లాడతానని హామీ ఇచ్చారు.

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

- హంద్రీ నదిలో ఇంకిపోయిన నీరు..ఖాళీగా దర్శనమిస్తున్న చెరువులు
- వేసవి ప్రారంభంలోనే తాగు,సాగు నీటికై అవస్థలు పడుతున్న ప్రజలు
- శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలం చెందిన పాలకులు

విశాలాంధ్ర - కల్లూరు: వేసవికాలం ప్రారంభ దశలోనే భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువాయాడనినె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు మండల పరిధిలోని రేమడూరు గ్రామం నుండి పాత కల్లూరు వరకు దాదాపు 30 కిలోమీటర్ల మేర హంద్రీ నది కల్లూరు మండలం లో విస్తరించడంతో హంద్రీ నదికి ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజలు తాగు, సాగు నీటికై దశాబ్దాలుగా హంద్రీ నదిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో నదిలోని నీరు ఇంకిపోయి ప్రజలు నీటి కోసం అవస్థలు పడే పరిస్థితులు దాపరించాయి. హంద్రీనీవా కాలువ ద్వారా ఎగువ ప్రాంతాలైన అనంతపురం, సత్యసాయి జిల్లాలకు తాగు నీటికై కల్లూరు మండలం వామసముద్రం నుండి నాయకల్లు గ్రామం వరకు దాదాపు 20 కిలోమీటర్ల మేర అందరిని ఒక కాలువ మండలంలో నిండుకుండలా ప్రవహిస్తున్న చుక్కనీరు కూడా మండల ప్రజలకు అందక హంద్రీనీవా నీరు అందని ద్రాక్ష లాగా కాలువ తీరును నాటి పాలకులు చేసి కల్లూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని మేధావులు మండిపడుతున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాగా కల్లూరు మండల ప్రజల పరిస్థితులు దాపరించాయని ఆయా గ్రామాల్లోని ప్రజలు పేర్కొంటున్నారు. హంద్రీనీవా కాలువకు నాయకలు గ్రామం దగ్గర ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా మండల రైతాంగం మేధావులు జిల్లా ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన ధర్నాలు నిర్వహించినప్పటికీ చెవిటోను ముందు శంఖం ముదినట్లు వారి వ్యవహార శైలి ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న కల్లూరు మండల ప్రజలకు నీటి కష్టాలు మొదలై నీటి కోసం అవస్థలు పడుతున్న వాటిని పరిష్కరించాల్సిన యంత్రాంగం ప్రజాప్రతినిధులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంపై ప్రజలు గురు మంటున్నారు. మండలంలో ప్రజల అవసరాల నిమిత్తమై గతంలో చిన్న రాయుడు తిప్ప రిజర్వాయర్ ను కోట్ల నిధులు వేచించి నిర్మాణం చేపట్టినప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా చిన్న రాయుడు తిప్ప రిజర్వాయర్లో చుక్కనీరు కూడా లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరోపక్క మండలంలో వామసముద్రం చెరువు, తడకనపల్లి చెరువు, చిన్నటేకూరు బయన్నచెరువు, ఉలిందకొండ చెరువు, కొల్లంపల్లి తాండ చెరువు, చిన్న రాయుడు తిప్ప రిజర్వాయర్ వీటన్నిటికీ హంద్రీనీవా జలాలు నింపితే మండల ప్రజలకు తాగు, సాగునీటి కష్టాలు గట్టెకుతాయని, లక్షల ఎకరాల్లో రైతులు వ్యవసాయం చేస్తూ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గ్రామాలకు అందించే మంచినీటి బోర్లు వ్యవసాయ పంటలకు నీరు అందించే బోర్లలో రింగు బావుల్లో నీరు అడుగంటి పోవడంతో నీటి కోసం నిరీక్షించే పరిస్థితిలు నెలకొన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు ఖర్చు చేసి చెరువులకు హంద్రీనీవా నీరు ప్రత్యేక పైపులైన్ ద్వారా సరఫరా చేసి నింపుతున్నామని జిల్లాలోని కొన్ని గ్రామాలలో ఉన్న చెరువులకు మాత్రం నీరు సరఫరా చేసి అవసరమైన ప్రాంతాల ప్రజలకు చుక్కనీరు కూడా అందించలేకపోయారని కంటి చూపు చర్యలాగా కొన్ని చెరువులకు మాత్రం నీరు నింపి కల్లూరు మండల చెరువులను రిజర్వాయర్లను పూర్తిగా విస్మరించారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని చెరువులకు హంద్రీనీవా నీటి ని హంద్రీ నదికి హంద్రీనీవా జలాలను ప్రత్యేక తూము ఏర్పాటు చేసి నిత్యం నదిలో నీరు ప్రవహించేలాగా చర్యలు చేపట్టి కల్లూరు మండల ప్రజల జీవనాడిగా పేరుపొందిన హంద్రీ నదికి పూర్వవైభం తీసుకొచ్చి శాశ్వత పరిష్కారం చూపి తాగు, సాగు నీటి కష్టాలు గట్టెకించేందుకు పాటుపడాలని లేకపోతే జీవనాధారం కోసం సొంత గ్రామాల సైతం వదిలి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొంటున్నాయని నీటి కష్టాల నుండి ప్రజలను గట్టెక్కించి అన్ని విధాలా ఆదుకోవాలని మండల రైతాంగం వేడుకుంటున్నారు.

హంద్రీ నది పై ఆధారపడి పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని హంద్రీ నదిలో నీరు అడుగంటి పోవడంతో తాగు ,తాగునీటి కష్టాలు దాపురించాయని ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు నీటి కష్టాల నుండి గట్టెక్కించి ఆదుకోవాలని లేకపోతే వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొంటున్నాయని ఇప్పటికే అనేకమంది వ్యవసాయం వదిలి ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని నీరు లేకపోతే క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోయారు. **- నాగేశం,రైతు**

వివేకా హత్య కేసు నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: వైయస్ వివేకానంద హత్య కేసు నిందితులను శిక్షించాలని తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి కే.ఈ. శ్యాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు నిందితులను శిక్షించకపోగా, సీఎం జగన్ వారిని కాపాడుతున్నారని పేర్కొన్నారు. స్వంత కుటుంబానికే న్యాయం చేయని జగన్ రాష్ట్రాన్ని ఏవిధంగా పరిపాలిస్తారని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వివేకానంద రెడ్డి కూతురు సునీతకు న్యాయం జరిగే విధంగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గాంధీ కలలు కన్న స్వరాజ్యం వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర -తుగ్గలి : గాంధీజీ కలలుకన్న స్వరాజ్యం వైసీపీలో సాధ్యమని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెండెకల్ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీదేవికి గ్రామ నాయకులు అట్లా బసిరెడ్డి,గోపాల్ రెడ్డి లు శ్రీదేవికి ఘన స్వాగతం పలికారు. అనంతరం బసిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో నాయకులు ప్రజలను విస్మరించారని అందుకు విసుగు చెందిన ప్రజలు టీడీపీ పాలకులకు తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపి వైసీపీకి ఎన్నడు ఎవ్వరు ఊహించనంత మెజారిటీ ఇచ్చి పట్టం కట్టారన్నారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే శ్రీదేవికి దక్కుతుందన్నారు.

762 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్ఐఓ గురవయ్యశెట్టి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 20వేల 140 మందికి గాను 19,068 మంది హాజరయ్యారని 762 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లాలో ఎవరన్నా పరీక్షలకు మాస్ కాపీ పాల్పడితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తప్పని వారి హెచ్చరించారు.పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు నిమిషం ఆలస్యమైన అను మతించబడదని వారు తెలిపారు.

రెయిన్ బో పాఠశాలలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక రెయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వి ద్యార్థులచే తయారు చేయించిన వివిధ రకాల ప్రదర్శన బోర్డు, నమూనాలను ప్రదర్శించి వాటి గురించి సందర్శకులకు వివరించారు. అనంతరం కరస్పాండెంట్ గోవిందరెడ్డి మాట్లాడుతూ వీటిని విద్యార్థులచే తయారు చేయించి ప్రదర్శించటం ద్వారా విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.చేసిన పనిని ఇతరులతో పంచుకోవడంతో అవగాహన పెరుగుతుందన్నారు. సందర్శించిన వారికి కూడా విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్ధమవుందన్నారు. విద్యార్థుల విజ్ఞానశాస్త్రప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామం నుంచి ఆదోని వెళ్లే దారిలో కపటి వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. స్థానిక వైసీపీ నేతలు విషయాన్ని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా రోడ్డులో ఏర్పడిన గుంతలకు గ్రావెల్ వేయాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతలు పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు జాము మూకన్న, అర్లప్ప, ముక్కరన్న, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పల్స్ పోలియో ర్యాలీకి హాజరైన విద్యార్థులకు ప్రజలకు తెలియజేశారు.శనివారం ఉదయం ఈ నెల 03 వ తేదీన ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమము నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరేట్ నుండి మెడికల్ కాలేజీ వరకు నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ జిల్లాలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలై సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం గురించి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మీ పరిసర ప్రాంత ప్రజలకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించి పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. గ్రామ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని రైల్వేస్టేషన్లు, బస్ స్టాండ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్ లలో ప్రజలు తప్పకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. హైరిస్క్ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు ఏ ఒక్కరూ మిగిలిపోకుండ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన చిన్నారులకు చుక్కల మందును వేయాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, డీఐఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిపిఎంఓ డాక్టర్ ఉమా, డిఈఎంఓ ప్రమీల దేవి, డిప్యూటీ డిఈఎంఓ చంద్రశేఖర్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు కాదండోయ్ ఆర్అండ్‌బి రోడ్డునే

విశాలాంధ్ర-హొలగుంద : హెాలగుంద నుండి దనాపురం వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు ముంతలమయంగా మట్టి రోడ్డుగా ఉండడంతో ప్రజల రాకపోకలకు కష్టంగా మారిందని విద్యావంత యువకులు ఆరోపించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సోదరులు ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మంచిగా ఉన్న రోడ్డును రోడ్డు నిర్మాణానికి తవ్వడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని వాహనాల యజమానులు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి రోడ్డు అయినప్పటికీ మట్టి రోడ్డుగ ఉండడంతో వాహనాల దెబ్బకు మట్టి లేచికట్లు పడుతుందని ప్రజలు వాపోయారు. రోడ్డు గుంతల మయంగా అధ్వానంగా మట్టి రోడ్డుగా మారడంతో ప్రజలు ఎలాంటి కమ్మరిచేడు మీదుగా రోజు తిరుగుతున్నారు. రోడ్డు మీద ప్రయాణిస్తే ఒళ్లంతా ఊనమై జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోయారు. రోడ్డు మీద వాహనాలు పెరిగితే విలువైన పరికరాలు ఊడి ఆర్థికంగా నష్టపోతామని వాహనాలు యజమానులు తెలిపారు మరమ్మతు చేయాలంటూ సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు తెలిపిన పట్టించుకోలేదని ప్రజలు విమర్శించారు. ధనాపురం రోడ్డు నిర్మించాలంటూ ఎంపీపీ నూర్జహాన్ బి ఆధ్వర్యంలో ఎన్నోసార్లు జెడ్పిటిసిలు సర్పంచులు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ జేఏసీ నాయకులు ,ప్రజ సంఘాల నాయకులు, విజ్ఞాపన పత్రాలను సంబంధిత అధికారులకు స్పందన కార్యక్రమాల్లో ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. దానపురం మార్గముడికి రోడ్డు చేపట్టాలంటే సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య ఆధ్వర్యంలో వామపక్షాల నాయకులు దీక్షలు ఆందోళనలు పాదయాత్రలు చేశారు రోడ్డు సక్రమంగా లేనందున నెలపాటు ఆదోని డిపో బస్సులు తిరగక ఆలూరు మీదుగా తిరిగాయి దీనితో ప్రజలు అధిక చార్జీలు చెల్లించి నానా అవస్థలు పడి తిరిగారు అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో సేరి అన్నట్లుగా డ ణపురం రోడ్డు నిర్మాణం అన్ని ఉన్న నిర్మించలేకపోయారని ప్రజా విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా ఉన్నత అధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుని రోడ్డు మరమ్మతు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఏఈ రవికాంత్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ రోడ్డు మరమ్మతు చేయకుండా వెళ్ళిపోయాడని కొత్తగా ఎస్టిమేషన్ వేసి పంపించామని, నిధులు వస్తే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటా మని ఏఈ రవికాంత్ వివరించారు.

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు నిరంతర ఆదాయం-జిల్లా ఉద్యాన శాఖాధికారి

విశాలాంధ్ర-సి.బెళగల్ : రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో దాదాపు 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు అన్నారు. శనివారం సి.బెళగల్ మండల పరిధిలోని బూరందొడ్డికి చెందిన రైతు జె రాజశేఖర్ రెడ్డి ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడానికి ముందుకు రావడంతో పతాం జలి లిమిటెడ్ అధికారులు మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారులతో కలిసి రైతు రాజశేఖర్ రెడ్డి 6 ఎకరాల్లో మలేషియారకం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యానవన పంటల్లో భాగంగా జాతీయ నూనె గింజలు మరియు ఆయిల్ ఫామ్ మిషన్లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారు ఆయిల్ ఫామ్ యొక్క సాగు ప్రాముఖ్యతను ఉద్యాన శాఖ అధికారుల ద్వారా రైతులకు అందించే సబ్సిడీల వివరాలను క్షుణ్ణంగా తెలియజేశారు. జిల్లాలో మొదటగా గోనెగండ్ల మండలం అలాగే సి.బెళగల్ మండలాల్లో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారిద్వారా ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించడం జరిగిందని ముందు ముందు ఇంకొన్ని మండలాల్లో కూడా ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడం జరుగుతుందని వారు అన్నారు. ఈ రెండు మండలాలతో పాటుగా నంద్యాల జిల్లా లో 10 మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగును రైతులుచేపట్టడం జరుగుతుందని ఉమ్మడి కర్నూలు జిల్లాలో నీటి వసతి కలిగి ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శిస్తే మండలముకు కేటాయించిన ఆయిల్ ఫామ్ అధికారులు సమన్వయంతో సాగు చేసుకోవచ్చు అని అలాగే ఈ ఆయిల్ ఫామ్ సాగును చేయడం ద్వారా రైతుకు లేబర్ ఖర్చుతోపాటు దానికి పెట్టుబడే పెట్టి ఖర్చు కూడా తక్కువగానే అవుతుందని అయితే ఆయిల్ ఫామ్ చేసే రైతుల పొలానికి డ్రిప్ ద్వారా నీటిని అందించడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయవచ్చునని వారు అన్నారు. ఈ ఆయిల్ ఫామ్ పంట చేపట్టడంతో ఆదాయంతో పాటు దేశాభివృద్ధిలో కూడా తోడ్పాటు అందించడం కూడా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి వి రమణ అసోసియేట్ జనరల్ మేనేజర్ టి రామకృష్ణయ్య మరియు ప్రధాన శాస్త్రవేత్త ఏరువాక కేంద్రం రామకృష్ణారావు మరియు పతాంజలి పూర్తి జిల్లా మేనేజర్ ఎం మహదేవయ్య ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ మరియు ఆర్ బి కే సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీలో వార్డు కౌన్సిలర్ పరచూరి నారాయణమ్మ ఆధ్వర్యంలో రూ.60 లక్షలతో సీసీ రోడ్లు, సాధారణ నిధుల నుండి డ్రైనేజ్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా కౌన్సిలర్ పరుచూరి నారాయణమ్మ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీలో నూతనంగా సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంత్రంలో నేడు సీసీ రోడ్లు,అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతున్నదన్నారు. వార్డును భవిషత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు కృ షిచేస్తామన్నారు. కొత్తగా తెలుగుదేశం నాయకులు ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి మాయ చేయడానికి వస్తున్నారు. ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు ఒక్క తెలుగుదేశం నాయకులు కూడా రాలేదన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుడంతో ఓట్ల కోసం ఎంతవరకు సమంజస మని వారు ప్రశ్నించారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో మంచి చేసిన ప్రభుత్వమైన వైఎస్సార్సీపీని ఆశీర్వదించాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పరుచూరి శ్రీరాములు, దేశం సుధాకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జంబులయ్య, మద్దిలేటి శెట్టి, కుమార్, కృష్ణ వెంకటేశ్వర్లు, రాజు, మధు గౌడ్, బోడెన్న, సంజన్న, కాజా శ్రీనివాసులు, సుబ్బయ్య, సందీప్, సుంకన్న, సుధాకర్, గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

విశాలాంధ్ర -సి.బెళగల్ : సిబెళగల్ మండల పరిధిలోని ముడుమాల, కొండాపురం, యనగండ్ల గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సి బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి పరిశీలించారు. శనివారం బెలగల్ ఎస్సై తిమ్మారెడ్డి తన సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆ పోలింగ్ స్టేషన్లలో గది వెలుతురు, విద్యుత్ సౌకర్యం మరియు మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర సౌకర్యాలను పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-తుగ్గలి : మండల పరిధిలోని రాంకొండలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీకింద చేపట్టిన హార్టికల్చర్ పనులు ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ రాంకొండ పరిసర ప్రాంతాలలోని రైతులు ఉపాధి హామీ పనుల కింద హార్టికల్చర్ పండ్ల తోటలను మొక్కలను పెంచుతున్న రైతులకు టెక్నీకల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు సమయానికి సలహాలు ఇస్తూ మొక్కలు పాడవకుండా చేసుకోవాలన్నారు.అలాగే మండలంలోని ఉపాధి కూలీలకు పనులను కల్పించి పనులకు తగ్గ వేతనాలను అందివ్వాలని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఇందులో ఏపీవో రామకృష్ణ యాదవ్, పంచాయతీ సెక్రటరీ ఆంకాలప్ప,టెక్నీకల్ అసిస్టెంట్ జయరాం, రాంకొండ సీనియర్ మేటి కె చాణిక్య, రాంకొండ జూనియర్ మేటి ఎన్ భూపతిరాజులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలు నీటి గుంతలు

విశాలాంధ్ర - హెాళగుంద : మండలంలోని వందవాగాలికి వెళ్లే రోడ్డు పక్కలో నీటి గుంతలు రైతులు తవ్వుకోవడంతో ప్రమాదాలకు దారిగా మారిందని ప్రజలు ఆరోపించారు. అసలే రోడ్డు ఇరుకుగా ఉన్నదని రోడ్డు పక్కన నీటి గుంతను తవ్వడం వల్ల వాహనాలు ఎడ్లబండ్లు గుంతలో దొర్లితే కష్టంగా ఉంటుందని ప్రజలు వాపోయారు.నీటి గుంతలు రోడ్డు పక్కనే తవ్వుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని ప్రజలు ముక్కున వేలేసుకుని ముందుకు సాగుతున్నారు.రోడ్డు పక్కన నీటి గుంతల కారణంగా ప్రమాదాలు జరగకుండా నీటిగుంత చుట్టూ గట్టు నిర్మించాలని లేదా రక్షణ కంచెను నిర్మిస్తే ప్రమాదాలు జరగవని ప్రజలు, వాహనదారులు స్పష్టం చేశారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోండి

విశాలాంధ్ర -హెాలగుంద : త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా జరుపు కోవాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు హెాలగుంద, కోగీలతోటలో ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరైనా సరే అల్లర్లకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కర్ణాటక నుండి అక్రమ సార జరగకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ బూత్‌లో ఓటర్లకు అన్ని వసతులు కల్పించడానికి సంబంధించిన అధికారులు ఏర్పాటు చేస్తున్నట్లువివరించారు. అవగాహన సదస్సులో ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీసులు తదితరులు పాల్గొన్నారు

చిప్పగిరి హౌసింగ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు..!

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల హౌసింగ్ ఇన్స్పెక్టర్ గా కృష్ణ కుమార్ బాధ్యతలు చేపట్టారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి సచి వాలయంలో మండల హౌసింగ్ ఏఈ భవ్య మాట్లాడుతూ మండలానికి హౌసింగ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో మద్దికేర మండల హౌసింగ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణ కుమార్ బదిలీపై చిప్పగిరి మండలం కు రావడం జరిగిందన్నారు. మండల హౌసింగ్ ఇన్స్పెక్టర్ గా కృష్ణకుమార్ బాధ్యతలు చేపట్టడం జరిగిందని గృహ నిర్మాణాల లబ్ధిదారులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌తోనే నైపుణ్యత సాధ్యం

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ : కల్లూరు అర్బన్ విఠల్ నగర్‌లోని ఓ పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై ప్రారంభించి, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నైపుణ్యం పెంచుకోవాలని వారికి హితబోధ చేశారు.